అడుగుకో మడుగు

- గుంతలమయంగా రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ఏజెన్సీ వాసులు

గోవిందరావుపేట, ఆగస్టు 20 : మండలకేంద్రం నుంచి పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు మడుగులను తలపిస్తున్నాయి.. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులు గుంతలమయంగా మారాయి. వాహనదారులకే కాదు, నడిచి వెళ్లే వారి పరిస్థితి దయనీయంగా మారింది. రాత్రి వేళల్లో వెళ్తే ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోవిందరావుపేట నుంచి దుంపిల్లగూడెం, తాతయ్యపల్లి నుంచి సుమారు 10 గ్రామాలకు వెళ్లే రహదారి మరిఈ అధ్వాన్నంగా తయారైంది. ఆయా తండాలకు వెళ్లే గిరిజనులు ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారు. లక్ష్మీపురం, కర్లపల్లి, నేతాజీ నగర్ గ్రామాలకు వెళ్లాల్సిన ప్రజలు పస్రా నుంచి

గుంతలమయంగా దుంపిల్లగూడెం రోడ్డు

గుంతలతో దర్శనమిస్తున తాతయ్యపల్లి రోడ్డు

కాకుండా గోవిందరావుపేట మీదుగా పాపయ్యపల్లి నుంచి వెళ్లడంతో దూర భారం తగ్గుతుంది. మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు సైతం ఈ మార్గం గుండానే ఎక్కువగా వెళ్తుంటారు. బాలాజీనగర్, పాపయ్యపల్లి, సంద్రగూడెం, ఎల్బీనగర్ గ్రామాల ప్రజలు కూడా ఇదే ప్రధాన రహదారి. మంత్రి సీతక్క గిరిజన గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టి సంబంధిత అధికారులకు చెప్పి గుంతలు పూడ్చివేయించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

గోవిందరావుపేట : ర్యాలీ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో

గోవిందరావుపేట/వాజేడు/ చిట్యాల/ములుగురూరల్/కాటారం, ఆగస్టు 20 : ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా పస్రా గ్రామంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య పాల్గొని మాట్లాడారు. పగలు కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరాలు వస్తాయన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు, మలేరియా ఆఫీసర్ దుర్గారావు, భూపాల్‌రెడ్డి, నర్సింహారావు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు. పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానాస ఆధ్వర్యంలో వైద్యబృందం వాజేడు మండలం కొంగాల గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నాథపురంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మురుగు గుంతల్లో యాంటీ లార్వాను పిచికారీ చేశారు. అనంతరం జంగాలపల్లిలోని మినీగురుకులం బాలికల విద్యాలయంలో వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. హెల్త్‌సూపర్‌వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్నవెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు సత్య నాగవేణి, ఛాయాదేవి, రాజేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒడితల పీహెచ్‌సీ డాక్టర్ బాలకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిట్యాల మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. హెచ్ఈవో సంజీవరెడ్డి, హెచ్ఎస్ విజిత, సూపర్‌వైజర్ రాజేందర్, ఏఎన్ఎం సుమలత, జయలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డతో పాటు పలు కాలనీలో గ్రామపంచాయతీ ఈవో రఘు జీపీ సిబ్బందితో మంగళవారం దోమల మందు స్ప్రే చేయించారు.

కాటారం మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. మేడిపల్లి, కాటారం బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యురాలు మౌనిక, వైద్యులు శ్రీనివాస్, సుజాత, సీహెచ్‌వో నిర్మల, హెచ్ఈవో తిరుపతిరెడ్డి, సిబ్బంది తిరుపతి, గీత, ప్రియాంక, సత్యనారాయణ, సమ్మయ్య, రాజు, లక్ష్మి, మనోరమ, జమున, శ్యామల పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ములుగురూరల్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కృష్ణకాలనీ/ గణపురం/ మహాముత్తారం/ములుగురూరల్, ఆగస్టు 20 : దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మంగళవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని గణేశ్ చౌక్‌లో కాంగ్రెస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గణపురం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుర్రం సదానందం గౌడ్, బీసీ సెల్ జిల్లా నాయకులు నేరెళ్ల రాజు భూపాలపల్లి యువజన కాంగ్రెస్ నాయకుడు పోశాల మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల అధ్యక్షుడు పక్కల సడవలి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 80వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిచందర్, నాయకులు భగవాన్‌రెడ్డి, గాంధీ, నల్లెల్ల భరత్, బండి శ్రీను పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన అధికారులు

వెంకటాపూర్, ఆగస్టు 20 : రామప్ప దేవాలయాన్ని మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న కేంద్ర సచివాలయ అధికారులు సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను గైడ్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించారు. శిక్షణలో భాగంగా రామప్పతో పాటు, లక్నవరం, భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాలను సందర్శించినట్లు ఎంసీహెచ్ ఆర్‌డీ కో ఆర్డినేటర్ పీ వినోద్‌గౌడ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

I, the undersigned KATTEKOLA VENKATRAMA RAO (Old Name), previously called KATTEKOLA VENKTRAM RAO (Old Name) and Residing at H.No. 2-12-294/1, Vidyaranyapuri, Opp: KUC 2nd Gate, Hanumakonda Dist.-506009, T.S. India and Solemnly Declare.

CHANGE OF NAME

★I, KOMATI BHARATHWAJA (New Name) Previously called KOMATI BHARADWAJA (Old Name), S/o KOMATI KISHORE R/o., H.No. 11-21-103, Snehanagar, Kashibugga, Warangal district-506002, T.S. solemnly declare.

NTW-17202

CHANGE OF NAME

★I, GANGISHETTI SREENIVASULU (New Name) previously called GANGISETTI SRINIVASULU (Old Name), S/o GANGISHETTI NARASAIAH R/o H.No. 9-10-138, Pinnavari Street, Warangal district - 506002, T.S. solemnly declare.

NTW-17201

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

యూరియా కోసం రైతుల క్యూ

ములుగు పీఏసీఎస్‌వద్ద క్యూలో రైతులు

ములుగురూరల్, ఆగస్టు 20 : వ్యవసాయ పనులు ముమ్మరం కావడంతో రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద యూరియా కోసం క్యూ కడుతున్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రం వద్ద రైతులు గంటల కొద్దీ క్యూలో నిలబడి తమకు కావాల్సిన యూరియా బస్తాలను కొనుగోలు చేశారు. పీఏసీఎస్ అధికారులు రైతుల ఆధార్‌కార్డు, పట్టా పాస్‌పుస్తకం వంటి వివరాలను నమోదు చేసుకొని యూరియా బస్తాల విక్రయాలను జరుపుతున్నారు.

ధర్నా చేస్తున్న రైతులు

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

ఏటూరునాగారం, ఆగస్టు 20 : ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వారు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఎలాంటి షరతులు విధించవద్దన్నారు. ధర్నాలో రైతులు వడకపురం సారయ్య, లాల్‌బీ, మోకాళ్ల భాస్కర్, కాచర్ల నారాయణ, సిద్ధబోయిన రాంబాబు, మధారి చంద్రమౌళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు20 : ఏటూరునాగారం మండలకేంద్రంలో ఎట్టి ప్రకాశ్ నివాసాన్ని తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్సా నర్సింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల ఒత్తిడితోనే ప్రకాశ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆవేదన చెందారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మౌనదీక్ష

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 20 : మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపు సంఘం భద్రాచలం కోఆర్డినేటర్ ధనపనేని వెంకటేశ్వర్లు దంపతులు మంగళవారం మండలకేంద్రంలోని వారి స్వగృహంలో మౌన దీక్ష చేపట్టారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి ఏటా రూ.3వేల కోట్ల నిధులను కేటాయించాలన్నారు.

వైద్యురాలికి నివాళులు

మంగపేట, ఆగస్టు 20 : పశ్చిమబెంగాల్‌లో లైంగిక దాడి, హత్యకు గురైన వైద్యురాలికి మంగళవారం రాత్రి మండలకేంద్రంలో జ్వాలా చారి టబుల్ ట్రస్టు బృందం, ఆర్ఎంపీలు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఇందుకు బాధ్యులపై వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు కోడెల నరేశ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేశ్, ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పరిమిల్ల శ్రీను, జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాసరావు, రవీందర్, నరేశ్, రాజేశ్, కొమురయ్య, రవి, ట్రస్ట్ బృందం కస్పా ముకుందం, సయ్యద్ బాబా, సందీప్, మనోజ్, సాయితేజ, నితిన్, వంశీ, బాలాజీ, మనిదీప్, రామకృష్ణ, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడి అరెస్టు

ములుగురూరల్, ఆగస్టు 20 : ఒడిశా రాష్ట్రం నుంచి ములుగుకు గంజాయిని తరలించి విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై-2 రామకృష్ణ కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన రాహుల్ బాగ్ ములుగు సమీపంలోని మేడివాగు వద్ద భూజానికి బ్యాగు వేసుకొని అనుమానాస్పదంగా కనిపించాడన్నారు. అతడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా మూడు కిలోల ఎండు గంజాయి లభించిందని తెలిపారు. దీనిని ములుగు ప్రాంతంలో విక్రయించేందుకు తెచ్చినట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.74,750 ఉంటుందన్నారు. నిందితుడిపై ఎన్‌డీపీఎస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

5వ బెటాలియన్‌ను సందర్శించిన పోలీసు అధికారులు

బెటాలియన్‌లోకి వస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

గోవిందరావుపేట, ఆగస్టు 20 : చల్వాయి గ్రామంలోని పోలీస్ 5వ బెటాలియన్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ బెటాలియన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ సంజయ్‌కుమార్ జైన్ బుధవారం సందర్శించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీజీ బెటాలియన్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్, పరేడ్ గ్రౌండ్స్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతే, బెటాలియన్ కమాండెంట్ అలెక్స్, ఇతర అధికారులు ఉన్నారు.

ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

చిట్యాల, ఆగస్టు 20 : కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ కట్కూరి నరేందర్ డిమాండ్ చేశారు. సూర్యాపేట ప్రభుత్వ దవాఖానలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న వసీంఖాన్ ఆదివారం ఆత్మహత్య చేసుకోగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆయనకు నివాళులర్పించి దవాఖానలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ చిరు ఉద్యోగులకు ప్రతి నెలా ఐదో తారీకు లోపు జీతాలు ఇచ్చే విధంగా, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వివేక్, హెడ్ నర్సు విజయకుమారి, రాష్ట్ర కార్యదర్శి కిశోర్, కవిత, రాజమౌళి, కృష్ణ, స్వామి, రమణ, కోమల, రాజేశ్, రాజన్న, నర్స్‌లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన అందరి బాధ్యత

29న 2కే రన్‌ను విజయవంతం చేయాలి : ఎస్సై సూరి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్సై సూరి

మంగపేట, ఆగస్టు 18 : మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై ఈనెల 29న నిర్వహించనున్న 2కే రన్‌కు సంబంధించిన పోస్టర్లను ఆయన మంగళవారం పోలీస్ స్టేషన్‌లో సంస్థ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 2కే రన్‌లో యువతీయువకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్, టీషర్టు, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎస్‌డీ ఖలీద్, సుంకోజు ప్రశాంత్, మినాజ్ హుస్సేన్, సయ్యద్ ఫయాజ్, నరేందర్, శశికుమార్, సాయికిరణ్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న గోవిందర్‌నాయక్, రమణారెడ్డి

వెంకటాపూర్, ఆగస్టు 20 : మండలంలోని అడవి రంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్‌కు రూ.12,500, లింగయ్యకు రూ.37,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు బాధపడకూడదని, పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేకల మహేందర్, గట్టు కుమారస్వామి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉడుగుల వెంకటేశ్, సీనియర్ నాయకులు హర్జినాయక్, మాజీ ఉప సర్పంచ్ సామర్ల రాజు, నాయకులు సమ్మయ్య, వెంకటస్వామి, కుమార్, మొగిలి, దిలీప్, లింగయ్య, బాబు రావు, మహేందర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

మంగపేట, ఆగస్టు 20 : బోరునర్సాపురానికి చెందిన రైతు నిమ్మగడ్డ శ్రీనివాస్ ఇంట్లో మంగళవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఈ ఘటనలో రూ.2 లక్షల విలువైన సామగ్రి దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలకు వాషింగ్ మిషన్, ఫ్రిజ్, కూలర్లు, మంచాలు, వంట సామగ్రి మొత్తం కాలిపోయాయి. కరెంటు సరఫరా హెచ్చు తగ్గుల వల్లే షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు శ్రీనివాస్ వేడుకున్నాడు.

22న రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయండి

సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆఫీస్ ఎదుట నిరసన చేపట్టిన విద్యుత్ కార్మికులు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 20 : హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఈనెల 22న నిర్వహించనున్న రిలే నిరాహార దీక్ష, ధర్నాను విజయవంతం చేయాలని విద్యుత్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మోత్కూర్ కోటి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్చూర్ నాయక్, జీవో హరికృష్ణను జిల్లా కార్యదర్శి మోత్కూర్ కోటి, జిల్లా అధ్యక్షుడు కోసరి భాస్కర్ ఆధ్వర్యంలో కార్మికులు కలిసి ఆర్టీజన్, ఆన్ మ్యాన్ కార్మికుల సమస్యలు తీర్చాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. 19,587 మంది ఆర్టిజన్స్ సంస్థలో పనిచేస్తున్నారని, వీరికి అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కోరుతూ మంగళవారం సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపినట్లు చెప్పారు. ఎండీ అంకుశ వలీ, యాల్ల సురేందర్‌రెడ్డి, సాగవేణు, పదితల విజేందర్, ధార రామయ్య, తులసి గిరి, సమ్మయ్య, బొడ్డుపల్లి భాస్కర్, మచ్చిక వెంకటేశ్వర్లు, సమ్మయ్య, పెరుమల్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా వైద్య శిబిరాలు

మంగపేట, ఆగస్టు 20 : మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మంగళవారం మంత్రి సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికేర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్పరెడ్డి బృందం ఆధ్వర్యంలో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, లివర్, గుండె, కిడ్నీ, కాళ్ళ నొప్పులు వంటి పలు సమస్యలకు 800మందికి అవసరమైన పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, ఇస్సార్‌ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, పెద్ది నర్సింహారావు, చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, హిదయాతుళ్ళ, చౌలం వెంకటేశ్వర్లు, మురుకుట్ల నరేందర్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వెంకటాపురం(నూగూరు) : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని డాక్టర్ స్నేహ అన్నారు. మంగళవారం రామచంద్రాపురం, పాత్రాపురం, నూగూరు, ఆలుబాక గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అవసరం ఉన్న వారి నుంచి రక్తనమూనాలను సేకరించారు. ఈ శిబిరాల్లో వైద్యాధికారిణి జ్యోతి, సిబ్బంది ఉన్నారు.

మహదేవపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

మహదేవపూర్ : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయూష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 50ఏండ్లు పైబడిన 90మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది, జీపీ కార్యదర్శి కల్పన, జీపీ సిబ్బంది సంతోష్, గరిగె రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంజేపీలో వైద్య శిబిరం

గణపురం : విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో మధుసూదన్

గణపురం : మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధి మహాత్మా జ్యోతిబా పూలే వసతి గృహంలో మంగళవారం చెల్పూరు పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డీఎంహెచ్‌వో చల్ల మధుసూదన్ పరిశీలించారు. అలాగే మైలారం గుహల వద్ద మంత్రుల పర్యటన ఉన్న దృష్ట్యా మైలారంలో ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మధుసూదన్ విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను ప్రిన్సిపాల్ స్వప్నను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్, పీహెచ్ఎన్ కృష్ణవేణి, హెచ్ఈవో మురళీధర్‌రెడ్డి, సూపర్ వైజర్స్ విజయలక్ష్మి, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ పరమేశ్వర్, గోపి, ఏఎన్ఎంలు విజయ, పార్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదీశ్వర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా జగదీశ్వర్ జయంతి

ములుగురూరల్, ఆగస్టు 20 : ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామంలో జడ్పీ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ 48వ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జగదీశ్వర్ సమాధి వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగదీశ్వర్ పార్టీకి, ములుగు జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చీదర సంతోష్, యువజన నాయకులు మొర్రి రాజుయాదవ్, రేణిగుంట్ల సురేశ్, సీనియర్ నాయకుడు మాచర్ల రాజమౌళి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ట్రైనింగ్ క్లాసులు

కన్నాయిగూడెం, ఆగస్టు 20 : మండలంలోని విద్యావనరుల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు మూడురోజులు జరిగే ట్రైనింగ్ క్లాసులను సీడీపీవో ప్రేమలత మంగళవారం ప్రారంభించారు. సీడీపీవో, సూపర్‌వైజర్లు పుష్పవతి, కమల మొదటిరోజు ట్రైనింగ్ క్లాసులు చెప్పారు. ట్రైనింగ్ క్లాసులకు కన్నాయిగూడెం, చింతగూడెం సెక్టార్లకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు.

23న భూపాలపల్లిలో సదరం క్యాంపు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 20 : జిల్లా ప్రధాన దవాఖానలో 23న ఉదయం 10గంటలకు సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని శారీరక, వినికిడి, మానసిక, కంటిచూపు